నాన్‌కో
రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.
ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది.
నిరాస్లైర్లు, కౌన్యాసుయొక్క మొదటి పొర బయటపడకముందే,
రిబిల్డింగుకు నాన్‌కో రబ్బర్‌వర్క్సుకు పంపి జాగ్రత్త చేసుకొనండి.

రిజిష్టర్డ్ పత్రిక అణాన్నర. Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

314359

Founder : K. NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA, MADRAS. TUESDAY, 11-1-1944 No. 238



స్వస్తిక్ 777 వాషింగు సోప్పు
స్వస్తిక్ ఆయిల్ మిల్సు, లి: (Reduced) వాడాల, బొంబాయి 15. నెట్వుడిపో: 21 బేకర్ స్ట్రీట్, ఎ.టి. మద్రాసు.

పార్శీ పత్తనం

వైషిట్రోవ్కా సమీపంలో ఏప్రిల్లో రాటం

స్టాకుహోం, జనవరి 10:— నిస్సాస్కీ పట్టణములోనుండి భారతదేశమునకు వ్యవసాయోత్పత్తులు పూర్తిగా జనులలో వ్యవసాయాలయు రోజోన్నను ముట్టవీపిలు 1 వ తేదీ వ్యనులు జానిని సమీపించునని తెలియుచున్న స్వీడెనులోని డాగేను న రాష్ట్రములతిను పత్రికకు బర్లిను విజేఖిరి రా చేశారు ఆ

విధించుట కంగ్రే

మణివల్ల కలుగర్మను ప్రకటన

ప్రయత్నము బర్లిను, జనవరి 10:— నను కేంద్ర వలయప్రాంతములో పోరాడికి. ఈపన్ను వైనదనియు, పోలెండులోని ము ఆయా పట్టణమును రష్యను సేనలు న్మిర్మాణనవనియు యీ విధంగా పోలెండు సింధను దాటి రష్యనుసేన పోలెండు 50 మైళ్లు ముందుకు చొచ్చుకొని ప్రత్తనియు, జర్మను వార్తాసంఘము ప్రకటించెను.

రు ఆర్డలు వాన్ మాన్ స్టీను బ్యా హిట్లరుతో సంభాషణ

సిం:

శ్రరష్యాలో యూక్రేను రంగంలో జర్మను సైనలను నడిపించుచుండిన మార్షలువాన్ మాన్ స్టీను అను జర్మను సేనాని యుద్ధరంగమునుండి బర్లినుకువెళ్లి అచట హిట్లరుతో మాట్లాడి తిరిగి విమానంమీద రష్యా యుద్ధరంగమునకు వచ్చెను. మార్షలువాన్ మాన్ స్టీనుగారు హిట్లరుతో సంభాషించినప్పుడు అక్కడ మార్షలు కీటెలుగారును, జనరలు జోడలుగారును, జనరలు జీజ్లరుగారును హాజరై యుండిరి.

ఒడెస్సా-పోలెండు రైలుమార్గముపై రష్యను దాడి

రష్యనుసేనలు ఒడెస్సానుండి కార్కోవుమీదుగా బర్లినుకుపోయే రైలుమార్గమును పట్టుకోవలెనని ముందుకు సాగిపోవుచున్నవి. ఒడెస్సా రైలుమార్గమునకు 30 మైళ్ల దూరములో రష్యనుసేన లిప్పుడున్నవి. ఆరైలు మార్గముమీదనున్న విన్నట్సా పట్టణములోనికి రష్యనుసేనలు చొరబడుటకు ఉత్తరమునుండియు, తూర్పునుండియు, ఆగ్నేయమునుండియు పోవుచున్నవి. ఈ ప్రాంతంలో జర్మనుప్రతిఘటన చాలా తీవ్రముగా నున్నది. ఒడెస్సానుంచి పోలెండులోనికి పోయెడి రైలుమార్గ మిప్పుడు రష్యనుల వశమగుటకు సిద్ధంగా ఉంది. ఆ రైలుమార్గంమీద నున్న విన్నట్సా పట్టణము రష్యనుల వశము కానున్నది.

లెర్నాపోలుకు పోయే రైలుమార్గంమీద షెపెటోవ్కా కలదు. షెపెటోవ్కాను పట్టుకొనుటకు రష్యనులు ఆ పట్టణమును సమీపిస్తున్నారు. షెపెటోవ్కా సమీపంలో యుద్ధం జరుగుచున్నది.

వినిట్సాప్రాంతంలో బకళ్లాకు ముఖ్య పట్టణమైన వొరోనోవిట్సా అను పట్టణమును రష్యనులు ఆక్రమించారు.

స్మైలా-క్రిస్టినోవ్కా రైలుమార్గమును రష్యనులు ఛేదించిరి. క్రివోగ్రాడు ప్రాంతంలోని కామెంకా అను ఒక జిల్లా ముఖ్య పట్టణమును రష్యనులు ఆక్రమించారు. ఇదిగాక (1) లైయూబారు (2) నివిరోగ (3) బెలెజ్నో (4) లైయూబివ్‌పోలు అను పట్టణములు రష్యనుల వశమైనవి. బెలెజ్నో అను పట్టణము పోలెండులోని సార్నికి 50 మైళ్లు ఆగ్నేయంగా ఉంది.

జనవరి 9 తేదిని రష్యాలోని అన్ని రంగములలోను 58 జర్మను టాంకులు 32 జర్మను విమానాలు ధ్వంసమైనవి.

ఉభయ ఖండాలలో దండయాత్ర

ముహూర్తనిర్ణయం జరిగింది

వాషింగటన్, జనవరి 10:—

ఐరోపా ఖండంపైనను పసిఫిక్ రంగంలోనూ చాలాకాలంనుంచీ అనుకుంటూన్న దండయాత్రకు తేదీలు నిర్ణయించారని అమెరికా సంయుక్తరాష్ట్రాల నౌకాశాఖ సహాయకార్యదర్శి జేమ్సు ఫోర్‌స్టాల్ గారు ఇవాళ రాత్రి చెప్పారు.

5 లక్షల డాలర్ల నౌకానిర్మాణ కార్యక్రమం ఎంత త్వరితంగా ముగిస్తే అంత శీఘ్రంగా 1944 దండయాత్ర ప్రారంభమౌతుందనీ, దండయాత్రకు నౌకలు త్వరగా తయారు అవుతున్నాయనీ చెప్పారు. పై కార్యక్రమాన్ననుసరించి 65000 నౌకలు నిర్మాణ మౌతాయి. ఇప్పటికప్పుడే 20,000 నౌకల నిర్మాణం జరిగింది. అది పసిఫిక్, ఐరోపాదంగాలలో పనిచేస్తూనే వున్నయి.

'మనం చాలానష్టాలకు గురికావలసి వుంది. మనకెన్నిశాక లెక్కువవుతుంటే మన దండయాత్ర అంతఫలవంతమూ, ప్రయోజనకారి అయి, మనకు నష్టాలు తక్కువే కలుగుతాయి.

ఏప్రిల్ మాసం మంచిదట

స్టాక్‌హోం, జనవరి 10:— స్వీడిష్ నౌకా కళాశాల మాజీ అధిపతి కెమాండెరు ఎరిక్ ఓలోబర్గుగారు మాట్లాడుతూ సైనికనిపుణులు అభిప్రాయం ప్రకారం దండయాత్రకు ఏప్రిల్ మాసం మంచిదనీ, ఏప్రిల్ నాటికి 400 లక్షల టన్నుల నౌకలను అమెరికా తయారుచేస్తుందనీ, ఈప్రకారం 8 లక్షల సేనను ఖండంపైకి సులువచ్చుననీ, ఇది మిత్రవిజయానికి చక్కని వ్యూహమనీ చెప్పాడు.

డర్బానులో భారతీయులకు పాఠశాల

ఒక నేటాలు ప్రముఖుని ప్రాతికూల్యము

డర్బాన్, జనవరి 10:— కార్యవర్గము సభ్యుడు లిన్ విట్లీ గారు నేటాల్ రాష్ట్ర యుద్ధానంతర పునర్నిర్మాణ సంఘాన్యాయానికి ప్రస్తుతం పాఠశాల భారతీయ వున్నత పాఠశాలకు మూలధనం కొంత గ్రాంటుగ నివ్వటంగాని, సబ్సిడీగాని ఇచ్చేదిలేదని తెలిపాడు. డెయిలీ న్యూస్ (డర్బన్) పత్రికలో ఈ విధంగా ఒక బాంబును ప్రకటించారు. అది తన నియోజకవర్గమనీ, అక్కడ పాఠశాల నిర్మాణంగాకుండా తాను మాన్తానని, పాఠశాలకు దానిస్తే పిల్లల తల్లితండ్రులు అక్కడకు చేరుతారనీ అతని అభిప్రాయం. ఐరోపీయ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా భారతీయులు పట్టుపట్టినే భారతీయులు గెప్పతప్పిదాన్ని చేసినవారౌతారు. తమ ఇరుగు పొరుగు వార్లను చూసుకోవటంలో భారతీయులకు ఆంగ్లేయులకు సమానహక్కున్నది. ఎంత నిర్బంధంచేసినా జాతివైరుధ్యం పోదు. అందువల్ల బలవంతంచేస్తే భారతీయులకే చివరకు హాని జరుగుతుంది.

కౌంటు కియానోకు ఉరిశిక్ష!

లండను, జనవరి 10:— ముసోలినీ అల్లుడునూ, ఇటలీ మాజీ విదేశాంగమంత్రి అయిన కౌంటుకియానోకు ఉరిశిక్ష విధించబడెనని జర్మనువార్తా సంఘం ఇవాళ రాత్రి చెప్పింది. జనవరి 8 వ తేదీనుంచి సుద్దాయిల విచారణ వేరోనాలో జరుగుతోంది. గ్రాండి ఆరోపణలుచేశాడు. కియానెట్టికి తప్పు మిగతా అందరికీ ఉరిశిక్ష చెప్పారు. అతనికొక్కడికి 30 ఏండ్లు కఠిన పరకం వేశారు. 18 మందిలో 13 గురు హాజరు లేకుండానే ఉరిశిక్ష చెప్పారు. మిగతా ఉరిశిక్షపడిన 5 గురు. కౌంటుకియానో, మార్షల్ ఎమిలియో డి బోనో, మరినలి, పొరెచ్చి, గొడార్జి కీరంతా ముస్సోలినీ రాజీనామాకు ఓటుచేసినవారని ఆరోపణ.

వేవెలుగారి ఆర్థిక భద్రతస్కీము

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 10:— వేవెల్ ఆర్థికభద్రత స్కీము విషయాలను కార్యసంఘ పునర్నిర్మాణ సంఘాలు విపరాలు తయారు చేస్తున్నారు. వీటిని అమలు జరపటానికి నలుగురు లెఫ్టినెంటు ఆఫీసర్లను నియమిస్తారట. పేనల్‌ను రాష్ట్రప్రతినిధులతో సంప్రదించి భారత ప్రభుత్వంవారు నామినేట్ చేస్తారు. విద్యుత్ వ్యాపకము, ఇరిగేషను, వ్యవసాయము, రోడ్డు, రవాణాశాఖలలో అనుభవజ్ఞులైన వారినే ఈ వుద్యోగములందు వేయుదురు. పారిశ్రామికాభివృద్ధి విషయమున పారిశ్రామిక వేత్తలు, విజ్ఞానవేత్తలు గల పారిశ్రామిక విచారణ సంఘమువారు పనిచేయుదురు. రాష్ట్రాల అధికారాలను అతిక్రమించాలని భారత ప్రభుత్వంవారు తలవటంలేదు. జనుల ఆదాయాన్ని పెంచటానికిగాను ఆర్థికాదాయాన్ని హెచ్చించటమే వారి సంకల్పం. అందుకోసం అనుభవజ్ఞులసహాయాన్నర్థిస్తున్నారు.

రైల్వే ఛార్జీలు హెచ్చింపు

ప్రయాణీకుల అనవసర ప్రయాణాలు చెయ్యవద్దని చెప్పినా రైళ్లలో ప్రయాణాలు తగ్గలేదు. కాబట్టి రైలుఛార్జీలు హెచ్చించటానికి రైల్వేబోర్డువారు ఆలోచిస్తున్నారని తెలుస్తోంది.

రిజర్వుబ్యాంకుకు క్రొత్తవుద్యోగి

భారతప్రభుత్వ డెప్యూటీ ఎకనమిక్ అడ్వయిజరు ఎ. వి. జోకీగారిని అగ్రికల్చరల్ క్రెడిట్ డిపార్టుమెంటు హెడ్ గా రిజర్వుబ్యాంకుకు భారతప్రభుత్వం పంపటానికి అంగీకరించారు.

పత్రికాసంపాదకుల సభ

శ్రీనివాసనుగారి ప్రశంస

మదరాసు, జనవరి 11:— అ. భా. పత్రికా సంపాదకులసభ నిన్న 2-30 గంటలకు ప్రారంభమయినపుడు వి. ఎ. నటేశనుగారి స్వాగతోపన్యాసం, బ్రెల్వి గారి అధ్యక్షోపన్యాసానంతరం, రామానంద చాటర్జీగారి మరణమునకు సానుభూతి తీర్మానం గావించిన పిమ్మట దేవదాసు గాంధిగారు, విరమించుచున్న అధ్యక్షులు సభకు గత మూడేండ్లలో గావించిన సేవను కొనియాడుచు వారిచొరవ తెలివితేటలవల్లనే యీసభ యింతస్థిరరూపము దాల్చినదనియు, వారి పలుకుబడివలన పత్రికా రచయితలయందు ఏకమత్యము పెంపొందెననియు, వారి ఘనతను సహాయమువల్లనే యీ దేశంలో యీ కష్ట సమయమున పత్రికల హక్కులు నిలబడినవనియు తీర్మానమునందు గలదు. దేవదాసుగాంధిగారు, శ్రీనివాసనుగారు తప్పితే యింకెవ్వరు యీపని చేయ జాలకుందురనియు, గత మూడేండ్లలో పత్రికలు

తుడుచుక పోవలసిందేగాని, శ్రీనివాసనుగారి తెలివితేటలవలన ఆ ప్రమాదం తప్పి పత్రికలు నిలచియుండుటేగాక, రాజకీయ ప్రాధాన్యత గూడ వహింపగల్గినవని చెప్పిరి. శ్రీనివాసనుగారికి పత్రికల అభివృద్ధియే ప్రియమనియు, వారు తక్కిన పత్రికలనుగూడ హిందూపత్రికవలె మంచి ఘనమయిన పత్రికలుగా చేయుటకు తోడ్పడవలెననియు, యీ సభగూడ కేవలం సంపాదకులకు సంబంధించిన విషయములేగాక యితరవిషయములు గూడ చర్చించుటకు అవకాశము లివ్వవలెననియు కోరిరి.

సర్ ఫ్రాన్సిసు లోయ్ ప్రశంస

సర్ ఫ్రాన్సిసులోయ్‌గారు, పెన్సుపత్రికా సంపాదకులు తీర్మానం బలపరచుచు, శ్రీనివాసనుగారు యుక్తిపరులనియు, పత్రికల హక్కులను కాపాడగల వీరుడు దక్షిణమునందే బయలుదేరాలని మూడేండ్ల క్రిందట చూచుచుంటిమనియు, సంపాదకులు అన్ని జాతులు తరగతులు పక్షపాతరహితులైనప్పటికి, భిన్నత్వంలో ఏకత్వంసాధించు కార్యము శ్రీనివాసనుగారు చేయగల్గిరనియు, తెలిపిరి.

అమృతలాలు సేటుగారు, కరంధికరు, రామనాథ గోయంకాగార్లుకూడ తీర్మానమును బలపరచిరి. తాను, శ్రీనివాసనుగారిని ఎదిరించిగూడ వారిలో మందితనమును గ్రహించితినని గోయంకాగారనిరి. శ్రీనివాసనుగారు యింకముందుగూడ యీ సభకు తోడ్పడవలెనని కోరుచు, అధ్యక్షులు తీర్మానం ఓటునకుపెట్టగ ఏకగ్రీవంగా అంగీకరించబడెను.

విషయనిర్ణయ సభకు 33 గురు సభ్యులు యెన్నుకోబడిరి. పిమ్మటస్థాయిసంఘానికి నామినేషనులు జరిగినవి. ఎన్నిక నేడు జరుగును.

బి. జె. కిచనరుగారు, ఇండియా ప్రభుత్వ ప్రధాన పత్రికా సలహాదారు నిన్న ఉదయం మదరాసువచ్చి స్థాయిసంఘ సభలో ఉపన్యసించి, సాయంకాలం మహాసభకు హాజరయ్యిరి.

నిన్న రాత్రి రామనాథగోయంకాగారు ఇండియను ఎక్స్‌ప్రెసు కార్యాలయమునందు పత్రికా సంపాదకుల సభాప్రతినిధులందరికి విందు జేసిరి.

ప్రభుత్వంవారి సెన్సారుషిప్పు విధానం

పార్లమెంటుచర్చలకు వర్తింపచేయడం విపరీతం

అ. భా. పత్రికా సంపాదక మహాసభవారి తీర్మానాలు

మద్రాసు, జనవరి 11:— నేటిదినం మధ్యాహ్నం జెమిని స్టూడియోలలో యస్. ఎ. బ్రెల్వి గారి అధ్యక్షతను సమావేశమైన అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభలో ప్రభుత్వంవారి సెన్సారుషిపు విధానాన్ని తీవ్రంగ ఖండిస్తు ఒకతీర్మానం గావింపబడెను. మహాసభలో గావింపబడిన తీర్మానాలు ఈ దిగువ ప్రకటింపబడినవి.

అధ్యక్షులు ప్రతిపాదించగా యీ దిగువ తీర్మానములు అంగీకరించబడినవి:—

కాగితం సప్లై

ఇండియాకు యింకను ఎక్కువ కాగితం తెప్పించి, పత్రికలు ఎక్కువపేజీలు అచ్చువేయుటకు న్యాయపేపరు కాగితం కంట్రోలు ఉత్తరువుల ప్రకారం అవకాశములు యిచ్చుటకు సమయమేతెంచిన దని అ. భా. సం. సభవారు తలంచుచున్నారు.

సైన్యానికి కొన్ని పత్రికలు మాత్రమే సప్లయి చేయుచున్నారని తెలిపి, సైన్యానికి యితర అధికారులకు అందుటకు అన్ని పత్రికలకు ఒకే విధమగు సౌకర్యము లివ్వవలె నని యీ సభవారు కోరుచున్నారు.

పత్రికలకు స్వాతంత్ర్యం

శాంతిసభయందు ప్రపంచమంతట పత్రికలకు స్వాతంత్ర్యం హామీ యివ్వాలనియు, వార్తాసంగ్రహసంస్థలు ఒక దేశంనుండి యింకో దేశానికి వార్తలను వినిమయ పంపకం చేసుకొనుటకు స్వాతంత్ర్యం ఉండాలనియు, అధికారవార్తలు వార్తారవాణాసౌకర్యములు అన్ని పత్రికలకు ఒకేకితిగ కొనసంగవలెననియు, పాక్షికపు ప్రచారము వార్తావ్యాపకసంస్థలం దుండరాదనియు, యీ సభవారు కోరుచున్నారు.

సెంసరు షిప్పు

ఎ. డి. మణిగారు ప్రతిపాదింపగ, పి. డి. శర్మగారు బలపరచగ, యీ దిగువ తీర్మానమంగీకరించబడెను:—

ఇండియానుండి వెలుపలకుగాని వెలుపలనుండి ఇండియాకుగాని వార్తల రవాణాను రాజకీయ కారణములచే నిషేధించుటను ఈ సభవారు ఖండించుచున్నారు. ముఖ్యంగా భారతీయపత్రికల విమర్శలును, బాధ్యతగల నాయకులు అంతర్జాతీయ పరిస్థితులను గూర్చి గావించు ప్రకటనలను బయటకు పోకుండ అణచివేస్తున్నారు. సైనిక రక్షణా పసరములను బట్టియే వార్తల ప్రచారం నిరోధించాలిగాని రాజకీయ కారణాలు యితర కారణాలతో సెంసరులు నిరోధించరాదని యీ సభవారు తలంచుచున్నారు. నిరోధించిన వార్తల గూర్చి గూడ కేంద్ర పత్రికా సలహాసంఘానికి కారణాలతో గూడ తెలుపుచుండవలెనని కోరుచున్నారు.

పార్లమెంటులో ఇండియాగూర్చి జరిగిన చర్చావివరములు ఇండియాలో తెలియుటనితిరిగాదని ఏసెంసరు ఉద్యోగికో తోచినంత మాత్రమున అవి ఇండియాలో పత్రికలకు అందజేయకుండా అణచివేస్తున్నారు. అది సక్రమంకాదు. అవసరంలేనిపని, కనుక యింతకుముందు పార్లమెంటు చర్చలు ఇండియాకు వచ్చుటకు యెట్టి నిరోధముండరాదని-యీసభవారు కోరుచున్నారు.

సలహాసంఘాలు

పత్రికలకు, ప్రభుత్వానికి సౌమ్యమైన సహకారం నిలిపిల్లటానికి నియమించబడిన సలహాసంఘాలు అంతటా సహాయకారిగ లేవనీ, అసలు పత్రికా సలహా సంఘాలను చాలా రాష్ట్రాలలో సాధారణంగా సంప్రదించటమే లేదనీ, ఒకవేళ సంప్రదించినా, వారి హితవును యెట్టి కారణంలేకుండా లక్ష్యంచెయ్యటంలేదని తెలుసుకోవటానికి సభవారు చింతిస్తున్నారు. పత్రికా సలహాసంఘాలు చిరకాలం వర్ధిల్లాలంటే పత్రికా సలహా సంఘాలవారి సూచనలను మర్యాదతోనూ, గౌరవంతోనూ ఆలించి పాలించాలి. పత్రికలకు సంబంధించిన శాసనాలను యుద్ధపర్యంతమూ అన్ని రాష్ట్రాలలో ఒకే విధానము అమలు పరచటానికిగాను కేంద్రప్రభుత్వ జాబితాలోకి తీసుకొని స్వయంగా కేంద్రప్రభుత్వమే వాటి అమలునకు బాధ్యత వహించటం మంచిదని ఈ సభవారభిప్రాయపడుచున్నారు.

ఐ. సి. ఎస్. ఆఫీసరుపై కూనీ కేసు

బెలాసియా హత్య కేసు తీర్పు

లక్నో, జనవరి 11:— సంయుక్త పరగణాల ప్రభుత్వము సైనిక స్వపరిపాలనశాఖా కార్యదర్శిగనున్న బి. బి. సింగు ఐ. సి. ఎస్. గారిపై దేబడిన కూనీకేసునందు లక్నో సెషన్సు జడ్జి నేడు తీర్పు చెప్పెను.

సింగుగారు కూనీనేరము చేసినటులు ఋజువుగాలేదనియు, కాని, ప్రాణఘాతుకమగు నేరము చేసెననియు నిర్ణయించి ఐ. పి. సి. 302 సెక్షను క్రింద 6 వత్సరముల కఠిన శిక్షను విధించిరి.

సింగుగారును, మిగత నల్గురు ముద్దాయిలును గూడ, కూనీ సాక్ష్యమును పరారీ చేసిరను నేరము విషయమున, 307 సెక్షనుక్రింద చర్య గైకొనవలసినదని హైకోర్టువారు శిపార్సు చేసిరి.

బి. బి. సింగుగారి యింట బైలాసియా అను 18 వత్సరముల వయస్సుగల పనికత్తె యుండెడిది. సింగుగారు గత మే 28 తేదీన ఆ పడుచును తీవ్రముగ కొట్టెననియు, ఆ దెబ్బలవలన నామె మరణించెననియు, అంతట సింగుగారును మరి నల్గురును కలసి ఆ మె శవమును ఎక్కడికో తీసుకొనిపోయి కనుపడకుండ చేసిరనియు పోలీసు వారారోపించిరి.

ఈ కేసు విచారణయందు న్యాయాధిపతికి తోడ్పడిన అసెసరులందరును, ముద్దాయి లందరునుగూడ నిర్దోషులని ఏకగ్రీవముగ అభిప్రాయమును వెల్లడించిరి.

న్యాయాధిపతి తీర్పుచెప్పుచు, సింగుగారు కూనీనేరము చేయలేదను విషయమున అసెసరుల నిర్ణయము నంగీకరించిరి. కాని, అతడు బైలాసియాను తీవ్రముగ కొట్టెననియు ఆ దెబ్బలవలన నామె తరువాత మరణించెననియు అందుచే సింగుగారు ఇం. పీ. కో. 304 సెక్షను (ప్రాణఘాతుక చర్య) క్రింద నేరస్తుడని నిర్ణయించి పైవిధముగ శిక్షించిరి.

ముద్దాయిలందరును కలసి బైలాసియా శవమును సాక్ష్యమును పరారీచేసిరను ఆరోపణ క్రింద (ఇం. పీ. కో. 201 సె.) నేరస్తులే అని న్యాయాధిపతి అభిప్రాయపడి, చీఫు కోర్టునకు రిఫరెన్సు పెట్టెను.

గాంధి నెహ్రూలవిడుదల చేయాలి

అంతవరకు ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వరాదు

గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారి సూచన

మద్రాసు, జనవరి 10:— "మహాత్మ గాంధిగారును, పండిత నెహ్రూగారు మాత్రమే ప్రపంచశాంతి సభయందు భారతదేశము తరఫున గౌరవప్రదంగా ప్రాతినిధ్యం వహించగలరు. మనదేశ భౌతికస్థితి భద్రపరచుటకు అట్టిప్రాతినిధ్యం అత్యవసరం, అందుకొరకైనప్పుడు రాజకీయ ప్రతిష్టంభనము యుద్ధం ముగిసేవరకు వేచియుండరాదు. వెంటనే పనిప్రారంభం జరగాలి. కావున పత్రికలన్నియు ప్రభుత్వంవారిపై ఒత్తిడి కలిగించి, అనుదినం ఒక సంపాదకీయం గ్రాని ప్రభుత్వానికి నిద్రపట్టనంకుండా చేయాలి" అని గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారు నిన్న అ. భా. పత్రికా సంపాదకుల సభవారికి అల్పాహారములు విందొసంగినపుడు, గంధర్వమను ఉపన్యాసము నొసంగుచు సలహా చేసిరి.

పత్రికలకున్న శక్తి యింకెవ్వరికి లేదనియు, 1921 లో నాగపుర కాంగ్రెస్ ప్రమాణ నిర్ణయ సభయందు, వివిధ దేశముల ప్రతినిధులు అనుదినం సమావేశమయి యేమి నిర్ణయించ లేక కాలం వృథాచేయుచుండగా, ప్రతి సాయంకాలం పత్రిక ప్రతినిధులు వారిని సందర్శించి అడ్డు ప్రశ్నలు వేసి, వారి లోపములను వారికి తెలియజేసి, చురుకుగా నిర్ణయములు చేయించిన విషయము తాము స్వయంగా యెరుంగుదుమనియు, ప్రపంచ శాంతి సభయందు ఇండియా ప్రతినిధులుగా అహింసా ప్రతుపను గాంధియే వుండాలి కాని, యింకెవ్వరు ఉండరాదనియు, యిప్పటినుండి శ్రద్ధతో పనిచేయకపోతే బ్రిటిషువారు అమెరికాగారినే ఇండియా ప్రతినిధిగా పంపినా పంపగలరనియు, అట్టి అన్యాయాలు జరుగనీయరానియు శాస్త్రిగారు హెచ్చరించిరి.

యు-బోటు యుద్ధం

లండను, జనవరి 10:— డిసెంబరు నెలలో యు-బోటు యుద్ధాన్ని గూర్చి బ్రిటిషు ప్రధాని, చర్చిలు-అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్టు ఈ క్రింది ప్రకటనను గావిస్తున్నారు:—

క్రొత్తబోట్ల గూడా యు-బోటు యుపద్రవం వచ్చినా వర్తకనౌకలనష్టం తప్పకవగానే వుంది. శత్రువు చాగా జాగ్రత్త పడుటంవల్లా, తదితర కారణాలవల్లా గూడా వాళ్ల యు-బోట్లను మన విమానాలు నౌకలు అంతగా ముంచలేదు. మనసప్లయి మార్గాలు మటుకు భద్రంగానే వుంచాము.

1942 లో ముంచినవాటిలో 100 కి 40 వంతులు వర్తక నౌకలనుమాత్రమే 1943 లో యు-బోట్లు ముంచినవి. గతసాలుకంటె నౌకల వుత్పత్తి గూడా పెరిగెను. 1943 లో పోయిన నౌకలలో మొదటి మాసాలు వెల్లడైనదే సగం ముణిగినవి. తెండవ భాగాన్ని 27%, ఆఖరు మాసాల్లో 26% మాత్రమే ముణిగినవి.

40 మాత్రల పెట్టె రు. 1-8-0 మలే టాంపిల్ బ్యాకెట్ రు. 0-2-0
క్వినైను కలియని గ్యారంటీ మందు
40 ఏండ్లనుండి "మలే" చలిజ్వరములకు అమోఘమైన ఔషధమని పేరుగాంచినది. ఒక్కమోతాదుకే నుణము: డాక్టర్లువాడి పరీక్షించి ఎల్లరకును సిఫారసుచేశారు. క్వినైను కలియనందున చెవుడు, హోరు, పైత్యము మొదలైనబాధలు కలుగవు. పిల్లలకు, పెద్దలకు, గర్భవతులకు నిర్భయముగా వాడితేనును. ముందుగా వాడినయెడల అసలు జ్వరమేరాదు.

40 మాత్రల పెట్టె రు. 1-2-0 కోపో టాంపిల్ బ్యాకెట్ రు. 0-1-0
జలుబు, రొంపదగ్గులను, జ్వరములలోని దగ్గులను, కళ్ళెదగ్గులను, బొడదగ్గులను తప్పక మర్దించివేయుటకు నిశ్చయించును. ఉబ్బసం, క్షయరోగులకు పెంటనే ఉపశాంతిచేసి సుఖముని చ్చును. చంటిపిల్లలు నిద్రలో దగ్గినప్పుడు ఒక్కమాత్రవాడినచో మరల దగ్గక సుఖముగా నిద్రింతురు. పిల్లలుగల ప్రతి ఇంటను జాగ్రతపరచవలసిన దివ్యౌషధము.
ఏజంట్లు, స్టాకిస్టులు కావలెను.
మద్రాసు ఆఫీసు : 2/26 అరుణాచలాచారివీధి, ట్రిప్లికేన్.
మలే కెమికో, గాంధీనగరం, బెజవాడ.

నేటి ఉత్తమ నాటికలు వెల 1-0-0
నాటికలఎంథాలజీ తెనుగులోఇదేమొదటిది. అన్నిబుక్షాపులలోను దొరకును.
సంపాదకులు : శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, ఎం. ఏ. గారు
తెనుగులో నేటివరకూ వచ్చిన తొమ్మండుమంది రచయితల ఉత్తమనాటికల సంపుటము.
కలయువారు పబ్లిషర్సు సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

అశోకా అమ్లాహార్ ఆయిల్
కురులనువెంబి మెదడునుబల్లగానుంచును
విజయాకెమికల్ మద్రాసు

కావలెను

మంచి అనుభవము గల యిద్దరు టానింగు మిస్త్రీలు (Tanning Mistries) పనిమంది టాన్నర్లు కావలెను. మంచి జీతము, పురోభివృద్ధి సౌకర్యములు. వివరములకు బాక్సు నెం. 55, C/o ఆంధ్రపత్రిక మద్రాసు.

చీట్ల వేళల అమ్మకము

శుభప్రదమైనవి-ఆకర్షణీయమైనవి గ్రోసు రూ. 48/- లు నిఖరం. జాబులు ఛార్జీలతో వ్రాయవలెను. ధ్యానసాగర్ లిథో ప్రెస్, లిథోగ్రాఫిక్ ప్రింటర్లు, ఖటావ్ వాడి, బొంబాయి, 4. DNYANSAGAR.

వేలం అమ్మకం

1. బి. రామాబాయ్ అమ్మాళ్, 2. బి. రామలింగారావు, 3. బి. నాగేంద్రరావు, 4. బి. దిగంబరరావు గార్ల యిన్సాల్వెన్సీ విషయములో

ఐ. పి. నెం. 23 ఆఫ్ 1943

మద్రాసు, చూలైలోని నెం. 4, అవధానం పాపయ్యర్ రోడ్డు ఆవరణ, ది 1944 సం॥ జనవరి 27 వ తేదీ గురువారం సా॥ 5 గం॥లకు సదరు ఆవరణలో, మెసర్సు ముర్రె అండ్ కో, అక్షనర్సుచే యేలము వేయబడును.

మిగతా వివరములకు, మెసర్సు ముర్రె అండ్ కో, అక్షనర్సు, నెం. 5, తంబుచెట్టి వీధి, మద్రాసునకు వ్రాసి తెలిసికొనవచ్చును.

నోటీసు

మద్రాసు హైకోర్టు

O. P. No. 295 of 1943.

చనిపోయిన చంద్రగిరి కమలవల్లి తాయారమ్మ వరస కమలమ్మతాలూకు ఆస్తుల విషయములో

పిటీషనర్లు:—ఉప్పుటూరు ఆళ్వారుచెట్టి చారిటీస్ ట్రస్టీలబోర్డుతరపున వారి సెక్రటరీ, బి. పాండురంగయ్యచెట్టి.

ఇందు మూలముగా తెలియజేయునదేమనగా, 15-3-1930 తేదీగల విల్లును వ్రాసి, 13-4-1930 తేదీన మద్రాసులో చనిపోయిన పై ఆమెయొక్క ఆస్తి, క్రెడిట్ల ఆస్థులయొక్క అభిషిక్తులో తెలిపిన సదరు ఆస్థులకు సంబంధించినంతవరకు తాము రెసిడ్యుయరీ లెగటీలుగా తమకు లెటర్సు ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ మంజూరు చేయవలసినదిగా కోరుచూ జి. టి. మద్రాసు, నెం. 48, గోవిందప్పనాయకన్ విధిలో ఆఫీసు గల్గియున్న పైన తెలిపిన పిటీషనర్లు 1943 సెప్టెంబరు 2వ తేదీన పై కోర్టువారికి ఒక చరభాస్తును బాబులు చేసుకొనియున్నారు.

మద్రాసు 11-1-44 | సి. ఆర్. రాజగోపాలాచారి పిటీషనర్ల అడ్వకేటు.

ఆరోగ్య మందిరము

సర్కసు మైదానము

గవర్నరుపేట — బెజవాడ.

ఈ యుద్ధము ముగిసేవరకు ఇచ్చట మేము చికిత్సాలయము తెరచియున్నాము. డాక్టరు ఆవంట లక్ష్మీపతి, బి.ఏ., ఎం.బి.బి.యస్., ఛీఫ్ గ్రత్నగారు ఇచ్చట చికిత్స చేయుదురు. రోగులు నివశించుటకు చక్కని సదుపాయములు గలవు.

కుష్ఠు, బొల్లి వైగెరా

మేహమచ్చులు, సెగ, సవాయివ్యాధులకు ధ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

పాలసుగంధి తైలము

సవా మేహము, మేహ పొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని భండించుటలో సహాయము. 20 తులా డబ్బి రు. 1-12-0. వి. పి. రు 0-9-0.

వి. శి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేనీ, నెల్లూరుజిల్లా.

COFFEE

RAW, ROASTED OR GROUND

Ours for Quality

PLANTERS COFFEE PROPAGANDA

GUNTUR. BRANCHES ALL OVER ANDHRA

గంటల పంచాంగం

స్వభాను సం॥ పుష్య బు॥ ద్వితీయ 1944 సం॥ జనవరి 12 బుధవారం

బు॥ ద్వ రా॥ 7-22 పుష్య ఉ 8-38 వర్జ్యం రా॥ 10-51 ల 12-37 కు.

బు॥ తృతీయ జనవరి 13 గురువారం

బు॥ తృ రా॥ 9-31 ఆర్ద్రా ఉ 11-9 వర్జ్యం రా॥ 12-38 ల 2-19 కు భోగిపండుగ.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ పుష్య బు॥ ప్రథమ మంగళవారము

ఎమెరీ "సూత్రభాష్యం"

ఎమెరీమంత్రి ప్రసంగాలు రాను రాను సామ్రాజ్యతత్వములో "నిగ్గు" తేలుతున్నాయి. కాలము గడచిన కొలది వీరు భారతదేశము యెడల తమ వైఖరిని సమర్థించుకొనుటకు రాజ్యాంగ సమస్య మధించి కొత్త విషయాలను కనుగొంటున్నారు. ప్రపంచచరిత్రను పరిశోధించి వీరు నూతన విజ్ఞానాన్ని సంపాదిస్తున్నారు. బహుశా ఆ విజ్ఞానప ఫలితముగానే ఎమెరీగారు మొన్నటి ప్రసంగములో సర్ స్టాఫర్డు క్రిప్సు ద్వారా బ్రిటిషు ప్రభుత్వము భారతదేశానికి గావించిన 'రాజ్యాంగ సంస్కరణల వాగ్దానము, అత్యంత ఉదారమైనదనీ, "ప్రపంచచరిత్రలో మరే దేశము, ఎన్నడూ ఇంత ఔదార్యాన్ని కనరచి యుండలేద"నీ ప్రకటించియుండాలి.

ఎమెరీగారు, తమ ఔదార్యాన్ని మూసి తామే మురిసిపోవచ్చు. ఇంత ఔదార్యమా! అని దిగ్భ్రమ చెందవచ్చు. కాని తమ వాగ్దానము అంత ఉదారమైన దని అంగీకరించమంటేమాత్రము, ప్రపంచము దానినించుక పరిశీలించకుండా ఒప్పుకోదు. బ్రిటిషు ప్రభుత్వము, క్రిప్సు ద్వారా పంపిన సందేశము ఏమిటి? "భారత దేశముమీద మే మింత కాలము అధికారాన్ని సాగిస్తున్నాము. ఈవిధముగా, భారతీయుల స్వాతంత్ర్యాన్ని మేము లాగుకొని యుండుట అక్రమము. నేటికి మేము పశ్చాత్తాపపడి మీ స్వాతంత్ర్యాన్ని మీకిస్తున్నాము. మే మిక మీపై పరిపాలనను సాగించుటకు ప్రయత్నింపము" అనియా? బ్రిటిషు ప్రభుత్వము అట్టి సందేశమునే పంపియుంటే, భారతీయులు "మావి మాకిచ్చుట మడి మాన్యంబు లిచ్చుట"అను సామెత ప్రకారమైనా సంతసించి యుండేవారు. ఎమెరీగారపుడు తమ చర్య "అత్యంత ఉదారమైనద"ని గర్వించుటకు వీలుండెడిది.

కాని క్రిప్సు సూచనలం దట్టిదేద్దియును లేదు. బ్రిటిషు ప్రభుత్వము ఆ సందేశములో భారత రాజ్యాంగ సమస్యనుసంగ్రామానంతరముపరకు వాయిదా వేసింది. భారతీయు లందరు నేకీభవించి అడిగినను గూడ, ఈలోగా కేంద్రమున జాతీయ ప్రభుత్వమును నెలకొల్పుట కేమాత్రము సంగీకరింపమని స్పష్టముగ వెల్లడించింది. ఇది బ్రిటిషు ప్రభుత్వపు ఔచార్యము. దీనికిని, పిలిప్పిను దీవులకు "నేటినుండియు గూడ"సంపూర్ణస్వాతంత్ర్యము నొసగుచు అమెరికా ప్రభుత్వము గావించిన ప్రకటనను గాంచినయెడల, క్రిప్సుసూచనలు నిజముగ ఉదారమైనవా కావా, బ్రిటనువలె నింత ఉదారముగ మరే దేశమైన ప్రవర్తించెనా లేదాయను విషయమును ఎమెరీగారు సులభముగ దెలిసికొనగలుగుదురు. భారతీయులలో సంపూర్ణమైన ఏకీభావం కుదరనంతవరకు, ఈ దేశమునకు స్వతంత్ర రాజ్యాంగము నొసగుటకు బ్రిటిషు ప్రభుత్వ మే మాత్రము అంగీకరింపదని ఎమెరీగారు తమ పాతపల్లవినే తిరిగి ఆలాపించారు. భారతీయులలో ఏకీభావమే కుదిరితే, తా మీ దేశములో వుందామనుకున్నా, అది సాధ్యముగాదని బ్రిటిషు నాయకులకు తెలియని విషయము గాదు. బ్రిటిషు పరిపాలన వున్నంత కాలము ఈ దేశములో ప్రజలలో ఐక్యత అసంభవము. బ్రిటిష్ రాజనీతిని, 40 వత్సరాలు కాచివడపోసిన పిమ్మట గాంధిమహాత్ముడు తెలుసుకున్న విషయాన్నే ఇతర నాయకులు గూడ ఇపు డిపుడే తెలుసుకుంటున్నారు. కనుక, ఏకీభావం కుదిరిన పిమ్మట స్వాతంత్ర్యమిచ్చెద మను ఆ వాగ్దానములో ఎమెరీగారి త్యాగ మేమీ లేదు. నిజముగాను దేశంపై అధికారము వదలుకొనే వుద్దేశమే వుంటే బ్రిటిషునాయకు లిట్టిషరతును విధించే వారుగారు. ఫిలిప్పినులకు స్వాతంత్ర్యమొసగదలచిన అమెరికా, ఇట్టి షరతు నెపుడునూ విధించినదా?

ఎమెరీగారి సందర్భమున ఇండియాను విదేశీయుల అధికారమునుండియే గాక 'భయమునుండి, లేమిడినుండియు' గూడ రక్షించుట బ్రిటిషుప్రభుత్వపు ధర్మమనియు, బ్రిటిషుప్రభుత్వము భారతదేశమునుండి వైదొలగుచో దేశమున అంతఃకలహములు వ్యాపించి ప్రజలు పై రెండు భయములకును గురి యగుదు రనియు ప్రకటించిరి. ఈ రెండును హాజ్వెట్టు—చర్చిలులు, అట్లాంటికు ప్రకటనలో ప్రపంచ జాతులకు వాగ్దాన మొనర్చిన చతుర్విధ స్వాతంత్ర్యముల లోనివి. దీనినిబట్టి సంగ్రామాంతరము గూడ భారతదేశమున బ్రిటిషుప్రభుత్వము పరిపాలనను సాగించ నిశ్చయించుకొనుట, అట్లాంటికు చార్టరును పురస్కరించుకొనియే నని ఎమెరీగారి వాదమని వేరుగ చెప్పనక్కర లేదు. అట్లాంటికు చార్టరున కిదియే బ్రిటిషు ప్రభుత్వము రచించు 'భాష్య' మగుచో, బలవంతములగు దేశములు బలహీనమగు దేశములపైబడి, అంతఃకలహముల నివారించుచుంటివను నెపముగ, తమ ఆధిపత్యమును నెలకొల్పుకొనుట కెట్టి ఆటంకము నుండదు. తామట్లు చేయుటలో, అట్లాంటికు ప్రణాళికయందు ప్రతిపాదింపబడిన ధర్మముల రక్షించుచుంటి మనియే వారా నిర్లజ్జగ చెప్పకొనవచ్చును. దురాక్రమణల నిరోధించి ప్రజాస్వాతంత్ర్యముల రక్షించుటకే ప్రపంచసంగ్రామము సాగించుచుంటిమని ప్రకటించుచున్న అమెరికాయును, ఇతర మిత్రదేశములును ఈ అట్లాంటికు ప్రణాళికకు బ్రిటిషు మంత్రి గావించిన ఈ వ్యాఖ్యానముల నెంతవరకామోదించెదరో, ఏమిచేసెదరో చూడవలసియున్నది.

పోలండు సరిహద్దు తగాదా

మాస్కో, జనవరి 10:—

పోలండు సరిహద్దులను గూర్చి లండను లోని పోలిషుప్రభుత్వం చేసిన ప్రకటన తప్పని సోవియట్ అధికార ప్రకటన మాస్కో రేడియో చెప్పింది.

శ్రీమతి కమలాదేవిగారి విడుదల

మదరాసు, జనవరి 11:—

బెల్లారు జైలులో డిటెన్యూగ నున్న శ్రీమతి కమలాదేవిని విడుదలచేయుటకు మదరాసు ప్రభుత్వము తీర్మానించినట్లు గావించిరి.

ఇటలీయుద్ధం:

జర్మనులు కాసినో వదులు కుంటారా?

సెర్వారోదాటి అమెరికను సేన పురోగమనం

ఆల్జీర్సు, జనవరి 9:—

కాసినో పట్టణమును రక్షించునట్టి దుర్గశ్రేణిని అమెరికను పంచమసైన్యం వరుసగా ఛేదించుచున్నది. కాసినోకున్నూ సెర్వారోకున్నూ మధ్య 4 మైళ్ల దూరంకలదు. ఆ ప్రాంతంమీద మిత్రతివిమానాలు బాంబులు వేయుచున్నవి. కాసినోకు పోయెడి త్రోవలో కొన్ని ఎత్తయిన పర్వతములు కలవు. ఆ పర్వతములను ఒక్కటొక్కటిగా వరుసగా అమెరికనుసేన ఆక్రమించుచున్నది. సాన్ బిట్టోరుకు 4 మైళ్లు ఉత్తరంగా ఉన్న మేజో అను పర్వతమును (4 వేల అడుగుల పర్వతమును) అమెరికనులు పట్టుకొన్నారు. గత కొలదిదినముల పోరాటములోను వందలకొలది జర్మనుసైనికులు ఖైదీలుగా పట్టుబడిరి. మాంటి మేజో అను కొండను ఆక్రమించిన పిమ్మట 3,800 అడుగుల ఎత్తుగల కాటినాసెచ్చియో, అను మరొక పర్వతమును ఆక్రమించినది. పెక్కియా అను నదిని కూడా అమెరికను సేన జాటింది. సెర్వారోకు ఆగ్నేయంగా 3 మైళ్ల దూరంలో కటినాసెచ్చియో అను పర్వత మున్నది. ఇదిగాక లాకియా అను మరొక పర్వతముకూడ అమెరికనుల వశమైనది. కాసినోకు తూర్పుగా 4 మైళ్లలో సెర్వారో అను గ్రామము కలదు. కాసినో నుండి రోమునకు పోయే రస్తాకు ఒక మైలు ఎడమగా సెర్వారో అనే గ్రామం కలదు. రోమునస్తాకు యిరువైపులను అమెరికను సేన చేరియున్నది. పెక్కియానది గాలిగ్లియానో నదిని కలియుచోటనే అమెరికను సేన పెక్కియా నదిని దాటినది.

పై జెప్పిన పర్వతమును అమెరికనుసేన ఆక్రమించి యున్నందున ఇంకను ముందుకు సాగిపోవుటకై ట్రోకియో అను కొండను ఆక్రమింపవలసి యున్నది. ఇది 1800 అడుగుల ఎత్తుగల కొండ.

కాసినోకొరకై జర్మనులు యుద్ధంచేస్తారా?

కాసినో పట్టణము జర్మనుల వశమునుండి పోయినప్పటికీ అచటి జర్మను సేనానియగు కెస్సెలింగ సుదుకు సిద్ధపడియున్నాడని పట్టుబడిన జర్మను ఖైదీలు చెప్పుచున్నారు.

ప్రస్తుతం మంచు విశేషంగా కురియుచున్నది. కాని వాన గాలి తగ్గింది. అమెరికను పంచమ సైన్యం నిన్నటిదినం 2 మైళ్లు ముందుకు పోయినది.

రోమునగరానికి ఆగ్నేయంగా 75 మైళ్లలో కాసినో పట్టణముకలదు. అమెరికను సైన్యం విధివిధానము లేకుండా కాసినో సమీపించుటకై పోవుచున్నది.

మిత్ర విమానదాడి

మిత్రవిమానాలు పోలాచేవువీద నిన్న బాంబులువేసెను. ఆ రేవు మీద ఇదే మొదటిదాడి.

అచట జర్మను జలాంతర్గాములు కలవు. ఇది ఆస్ట్రియా హంగరీకి చెందినది. బుడాపెస్టు ముఖ్యపట్టణమైన సోఫియామీద కూడా మిత్రవిమానాలు బాంబులువేసెను. సోఫియామీద మిత్రవిమానాలు బాంబులు వేయుట కిది అయిదవ పర్యాయము.

సర్ రుదర్ఫోర్డుగారికి సెలవు

న్యూఢిల్లీ, జనవరి 10:—

ఒక పత్రికాప్రకటన యిట్లు తెలుపుచున్నది.

ప్రస్తుతం బెంగాలులో తాత్కాలిక గవర్నరుగానుండే సర్ థానస్ రుదర్ఫోర్డు గారు కొత్త గవర్నరు కేసీ గారికి చార్జి ఒప్పగించే తేదినుండి ఆరోగ్యకారణాలకు గాను వారు ఇండియాను వదిలిపోవటానికి సెలవును ఇండియాకార్యదర్శి యిచ్చెను. వారి సెలవుకాలములో ఆర్ యస్ మడీగారు దీహోను గవర్నరుగా నుంటారు.

కలకత్తా, జనవరి 10:—

క్యాంబెలు మెడికలు స్కూలులో సమ్మె చేశారనే నెపంతో ఒక విద్యార్థినితో సహా 7 గురు విద్యార్థులను అధికారులు పాఠశాల నుండి పంపివేసిన చర్యకు అసమ్మతి తెలుపుటకై 14 మంది విద్యార్థులు యీ దినం నిరాహార దీక్ష ప్రారంభించిరి.

ఉపాధ్యాయుల కరువు భత్యాలు

మదరాసు, జనవరి 11:—

పంచాయతీ పాఠశాలలు ఎయిడెడు ఎలిమెంటరీ పాఠశాలలందు ఉపాధ్యాయులకు కరువుభత్యాలను 2 రూపాయలనుండి 8 రూపాయలవరకు ప్రభుత్వంవారు పెంచిరి.

ఆంధ్రవిజ్ఞాన సమితి:—"ఆంధ్రులు—పరిణామ" అను విషయమును గూర్చి 12 వ తేదీ సాయంత్రం 6 గంటలకు శ్రీ చామర్తి వంకటరావుగారు ఉపన్యసించెదరు. శ్రీ భావరాజు వంకటకృష్ణారావుగారు అధ్యక్షత వహింతురు.

గోదావరి పుష్కరము

సేవాసంఘ కార్యవర్గపు ఎన్నికలు

రాజమహేంద్రవరము, జనవరి 10:—

ఆంధ్రమహాసభవారు ఏర్పాటు చేసిన గోదావరి పుష్కర సేవాసంఘ సభ నిన్న సాయంకాలము విక్రమహాలులో శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతన జరిగెను. సేవాసంఘములో సుమారు 25 మంది రాజమహేంద్రవర ప్రముఖులను కోఆప్టుచేసుకొనిరి. పిమ్మట కార్యనిర్వాహకవర్గ ఎన్నికలు జరిగెను. సర్ విజయగారిని అధ్యక్షులుగను, శ్రీ ఉయ్యూరు సుందరరాజాగారిని, శ్రీ విప్పా అప్పారావు పంతులుగారిని, రావుబహద్దరు ఆపసరాల రామారావు పంతులుగారిని ఉపాధ్యక్షులుగను, శ్రీ జన్నేటి సత్యనారాయణగారిని జనరలు కార్యదర్శిగను, శ్రీ యు సుబ్బరుద్రుని శివరామకృష్ణయ్య, దేవతి రామమోహనరావు, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, సుళ్లపల్లి పున్నయ్య శాస్త్రి గార్లను సంయుక్త కార్యదర్శులుగను, శ్రీ తేటవర్తి వెంచుపున్నయ్యగారిని కోశాధ్యక్షతగను ఎన్నుకొనిరి. కార్యనిర్వాహకవర్గ సభలో 21 మంది సభ్యులుకలరు. అందు 15 మంది స్థానికులు, 6 గురు ఆంధ్రమహాసభ ప్రతినిధులు. సన్మానసంఘ రుసుము అయిదు రూపాయలుగా నిర్ణయించిరి.

నిన్నరాత్రి కార్యనిర్వాహకవర్గము వారు శ్రీ దేవత రామమోహనరావుగారింటివద్ద సమావేశమై పుష్కరసందర్భమున కొన్ని ఏర్పాటులను గావించిరి. ఘాటు నాన్సు కమిటీ నొకదానిని ఏర్పాటుచేసిరి.

సర్ విజయా సంక్రాంతి సందేశం

కాశి, జనవరి 10:—

ఆంధ్ర మహాసభాధ్యక్షులు సర్ విజయగారు ఆంధ్రు లందరికీ ఈ క్రింది విధంగా సంక్రాంతి సందేశాన్ని అందజేస్తున్నారు:-

ఆంధ్రదేశంలోగాని, ఆంధ్రేతర రాష్ట్రాలలో వున్న ఆంధ్ర సోదర, సోదరీమణులందరికీ సంక్రాంతిపండుగ సందర్భంలో నా అభినందనాలు నా శుభాశీస్సులు అందజేస్తున్నాను.

సర్వనాశనకరమైన యుద్ధం త్వరలో ముగియవలెననీ, మన నాయకులందరూ విధుదల గావలెననీ భగవంతుని ప్రార్థిద్దాము. ఇల్లాంటి పండుగ రోజున ఆ నాయకులు కారాగారాల్లో మ్రగ్గుతూన్నా వారిదగ్గరకు మన మనస్సులు పోకుండా బంధించగలిగిన వారెవరూ లేరు గదా.

మనలో ఏకీభావాన్ని పెంపొందించుకోవాలి. మన చిరమనోరథం రాబోయే సంవత్సరంలో ఈడేరాలనే సంకల్పంతో గట్టిగా కృషిచెయ్యాలి. సంక్రాంతిరోజున సభలు జరిపి, ఆంధ్రులకు ప్రత్యేక బడ్జెట్టూ, ప్రత్యేక రేడియోస్టేషనూ కావాలని ప్రతి పట్టణంలోనూ, గ్రామంలోనూ తీర్మానాలు చెయ్యాలి.

స్థానిక వార్తలు

సండే అబ్జర్వరు కేసు

మదరాసు, జనవరి 11:—

'సండే అబ్జర్వరు' పత్రికా సంపాదకులపై సి. రాజగోపాలాచారిగారు తెచ్చిన పరువునష్టందావా అపీలు విచారణ హైకోర్టులో నిన్న ముగిసెను. తీర్పు 13 వ తేదీ చెప్పబడును.

ఒక సవరణ

నిన్న ఆంధ్ర పత్రికలో ప్రకటితమైన ఒక మరణవార్తలో రా॥ సా॥ ఇంద్రగంటి వెంకటసుబ్బయ్యగారు మరణించారని ప్రకటింపబడుటకు బదులుగా పారపాటున వన్నెలకంటివారని ప్రకటింపబడెను.

ఉద్యోగుల మార్పులు

భద్రాచలం సబు కలెక్టరు ఎ. జెబుస్టరు గారు సెంట్రలురోడు ట్రాఫికుబోర్డు కార్యదర్శిగ నియమింపబడిరి. వారి స్థానే హెచ్. జె. ఉపునింగుగారు ఐ. సి. యస్. నియమింపబడిరి.

నంద్యాల సబు కలెక్టరు ఐ. డి. యస్. సాహిగారు 6 మాసాలు సెలవుపొందగబడిరి.

యం. టి. రాజు ఐ. సి. యస్. గారు రాజమండ్రి సబుకలెక్టరుగ నియమింపబడిరి.

పి. యస్. బోజ్రగారు విశాఖపట్నం జిల్లాబోర్డు ఇంజనీరు హోద్దరు ఇంజనీరుగ మార్చబడిరి.

మ. పాలీబుల్లాగారు, విశాఖపట్నంజిల్లా డిస్ట్రిక్టులెక్టరుగ నియమింపబడిరి.

బంగారు వెండి ధరలు

మదరాసు, జనవరి 11:—

సవరను	1-కి	(బోకు ధర)	49-8-0
సవరను	1-కి	(బిల్లర ధర)	49-11-0
పెట్లా బంగారు		తులం	71-11-0
గోల్డు మోహరు	1-కి		70-14-0
సీమవండి తులము		100-కి (రెడి)	121-12-0
వెండి తులం	1-కి		1-4-0

ఫారెస్టుగార్డు వాచరు హత్యలు

మదనపల్లి, జనవరి 10:—

మదనపల్లికి 25 మైళ్ల దూరములో నుండు పలిమాండి రిజర్వు ఫారెస్టుకు (ఘట్టుగ్రామమునకు సమీపంలో ఉండునది) చేరిన పై మస్తాన్ సాహేబు అను గార్డును, తిమ్మయ్య అను వాచరును ఎవరో హత్యచేసిరని యిప్పుడే వార్త తెలిసినది. డిప్యూటీ పోలీసు సూపర్నింటుగారును, సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారును, ఫారెస్టు రేంజరుగార్లు హత్య జరిగిన స్థలమునకు వెళ్లిరి. హత్యగావింపబడిన శరీరములకు శవపరీక్షకూడా జరిగినది.

డాక్టర్ చట్టర్జీగారి సుప్రసిద్ధ నవలనుంచి చండితెరపై కెక్కిన

కాశీనాథ

తారాగణం: * అపిత్ బరన్ * భారత్ దేవి * నవాబ్ * నెహ్రా * దిలిప్‌బోస్ * బేబిలతిక * సునందాదేవి (నూతనతార)

డైరెక్షన్: నితిన్ బోస్, సంగీతం: ఘనశ్యామ్ మల్లిక్.

స్టార్ లో ప్రదర్శింపబడుచున్నది.

ప్రతిరోజు 2 ఆటలు: సా॥ 6-15; రా॥ 9-30. కలకత్తా ఫిలింఎక్ఛేంజివారి విడుదల

లివరెక్స్ పిల్లల కడుపులో బిల్లవ్రాయిక్

గనోకెవిల్ అన్ని సెగలకు (మందుల స్టోర్సులలో)

కావలెను

మద్రాసు యూనివర్సిటీ యూనివర్సిటీయొక్క తెలుగు డిపార్టుమెంటులో రు 150-10-200 ల జీతము పైన జూనియర్ లెక్చరరుగా పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులు తెలుగులో విద్వాంసులుగాను స్వయముగా పరిశోధన జరిపియుండవలెను. పైనుము పులలో పరిచయము దుట ఒక విశేష మోదగు దరఖాస్తులు కాపీలు) 1944సం॥ మైళ్లలో 11 తేదీలోపుగా ట్రిప్లికేన్, చేపాకెన్యం మద్రాసు యూనివర్సిటీ రిజిస్ట్రారునకు చేరుట పంపుకొనవలెను. మిగతా వివరములు రాను, ట్రిప్లికేన్ హ్యాబ్బుందానికి మద్రాసు యూనివర్సిటీ ప్రొఫెసరుగారికి వ్రాసి తెలిసికొనవచ్చును.

శాంతి కలాపానికి ఆర్థిక విధానాల అవసరం

శాంతి, సమృద్ధిగా సరకులూ సాధారణ ధరలూ ఉన్న ప్రపంచంలో మీ ధనాన్ని లాభదాయకంగా పెచ్చించడానికి నూరు అవకాశాలను కలిగిస్తుంది.. ధరలు తిరిగి మామూలుకు వచ్చినప్పుడు ఖర్చు చేయడానికై యిప్పుడు ధనంకూడ బెట్టాలి అనేది సహేతుకమయిన లోకజ్ఞానం. దీని అర్థం ఏమిటంటే, మీకు నిజంగా అవసరం లేని వస్తువులను కొనడమనేది మానడం - - - కొత్త బట్టలులేకుండా గడపడం - - - మన ప్రయాణాలు, విలాసాలు తగ్గించుకోవడం. యుద్ధకాలపు ధరలవల్ల మీ డబ్బు విలువ చెడిపోతుందని తెలిసినప్పుడు, కూడబెట్టడం, అతి లాభపడనితో పోరాడడం, సంతోషకరంగా వుంటుంది.

భవిష్యత్తు కోసం నిల్వచేయండి

మీరు కూడబెట్టిన ధనాన్ని విలువకోరేయే వాటిమీద వెచ్చించవద్దు: నేడు బంగారు, వెండి, నగలు, భూమి, కట్టడాలు, ఇంకా అనేక వస్తువుల ధరలు అధికమితంగా పెరిగి వున్నవి. మీరు వాటిమీద వెచ్చించే ధనం, ధరలు పడిపోయినప్పుడు, ఒక్కసారిగా నష్టమై పోవచ్చు.

ఈ పెట్టుబడులు లాభదాయకములు, సురక్షితములు:

హామీకి, స్థిరమయిన విలువకు, మీరు కూడబెట్టిన ధనాన్ని కోఆపరేటివ్ సొసైటీలోను, ఇన్సూరెన్సు పాలిసీ మీద, బ్యాంకు సేవింగ్స్ అకౌంటులోను, పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకులోను, లేక అన్నిటికన్నా ఉత్తమం, ప్రభుత్వ బుణాలమీద, సేవింగ్స్ సర్టిఫికేట్లమీద వినియోగించండి.



దేశీయ యుద్ధరంగం — వారి దేశీయ విజ్ఞప్తి

CPU—30L.TG

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra-Patrika Press, No. 7 Thambu Chetty Street, G.T. Madras.